# చల్లారిన పాలు

## ౧

వాణి

'ఖడ్గపూర్' ప్లాట్‌ఫారమ్మీద ప్రయాణీకులు తిరుపతి కొండమీద తీర్థప్రజల్లా క్రిక్కిరిసి ఉన్నారు. "ఫోర్-డౌన్ హౌరా—మెడ్రాస్ మెయిల్ ఏక్ నెంబర్ ప్లాట్‌ఫారం పర్ ఆ రహీహై" అంటూ అనౌన్సరు మైక్‌లో చెప్పగానే, పెట్టెలూ సంచులూ చేతిలో పట్టుకొని ప్రయాణీకులంతా, యుద్ధానికి సిద్ధమైన సైనికుల్లా కోలాహలంగా లేచి నుంచున్నారు.

నేనుకూడ లెదర్ సూట్‌కేసు తీసికొని ముందుకు దూసుకుపోయాను. రాక్షసుడిలా గర్జిస్తూ మెయిల్ వచ్చి ఆగింది. జనాన్ని త్రోసుకుంటూ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో చొరబడి హైడ్రాను హతమార్చిన హెర్క్యులెస్‌లా ఫీలయ్యాను.

'బాలాసూర్' 'భద్రక్' స్టేషన్లు దాటిన తరువాత పెట్టెలో కాస్త ఖాళీ అయింది. నాకు ఎదురుగా నలభై ఏళ్ళ బెంగాలీ ఆయన కూర్చున్నాడు. నల్లని నా నొక్కులజుత్తును అదేలోకం చూస్తున్నాడు. అదే ఎవరైనా అమ్మాయి అయితే ఎగిరి గంతేసి ఉందును.

"ఏమండీ, మీరు తల అంటుకోడానికి ఏమి ఉపయోగిస్తారు?" అని హిందీలో అడిగాడు.

కుంకుడి కాయలకు హిందీలో ఏమంటారో తెలియక, కాస్త హిందీలోను కాస్త ఇంగ్లీషులోను చెప్పడం ప్రారంభించాను. ఏదో పెద్ద ఇంటర్నేషనల్ సమస్య చర్చించినంత పనైంది నాకు. ఆఖరికి, ఎంత బాధపడ్డా అతనికది అర్థమయినట్లు కనబడలేదు.

మళ్ళా ఏమడుగుతాడోనని భయపడి, "మేయర్ ఆఫ్ కాస్టర్‌బ్రిడ్జ్" నవల తీసి చదవడం ప్రారంభించాను.

ఇంతలో కిలకిలమని ప్రక్కనుంచి నవ్వు వినిపిస్తే అటు తిరిగి చూశాను. ఎవరో ఇద్దరు గువ్వల్లాంటి జంట, భార్యాభర్తలో లేక ప్రేమపక్షులో ఒకరినొకరు అంటుకుపోయి కూర్చుని నవ్వుకుంటున్నారు. తన్మయత్వంతో

అతని భుజాలమీద చేయివేసింది ఆమె. అతను పారవశ్యం చెందుతూ ఆమె చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు.

కంపార్టుమెంటులో, కూర్చుని కొందరూ నిలబడి కొందరూ కునుకుతున్నారు, బెంగాలీ ఆయన ఆజంటవంక రెప్పవేయకుండా చూస్తున్నాడు. నేను అప్పుడప్పుడూ పుస్తకంలో తలదూరుస్తున్నా, నాకళ్ళు ఆజంటమీదకే పోతున్నాయి. వాళ్ళకుమాత్రం యీపాడు ఖదేమిటి. ఇంకెక్కడా చోటూ, పెమూ లేనట్టు, రైలుపెట్టెలో ఇంత పబ్లిగ్గా రొమాన్సేమిటి?

'కటక్' స్టేషన్లో ఆ రైలామజ్నూలు దిగిపోయిన తరువాత తలుపు వేసేశాను. బయటినుండి కొందరు తలుపు తీయమని కేకలు వేస్తున్నా, నిద్రపోతున్నట్లు నటిస్తూ పడుకొని ఉండిపోయాను.

నాన్న వ్రాసిన ఉత్తరం ప్రకారం ముహూర్తం యింక వారం రోజులు మాత్రమే ఉంది. కాబోయే పెళ్ళిగురించి తీయని కలలుకంటూ, అంబరాన్ని చుంబించే ఆలోచనలతో, నందనోద్యానంలో శయనిస్తున్నట్లు మత్తుగా, మగతగా నిదురలోకి జారిపోయాను.

మర్నాడు సాయంత్రం ఏడుగంటలకు నిడుదవోల్లో మెయిలు దిగాను. ప్రయాణ బడలికతో యుద్ధఖైదీలా శవాకారం ఫోజులో ఇంటికి చేరుకున్నాను.

* * *

పెద్దలు నిశ్చయించిన శుభముహూర్తాన, దేవునిగుళ్ళో, సరోజమెళ్ళో మూడుముళ్ళు వేశాను. ఆరోజున అక్కడ ఆ ఒక్క బాజాతోను కనీసం యాభై వివాహాలైనా అయివుంటాయి. స్తోమతులేక నాలాటివాళ్ళు, పొదుపుకోసం పెద్దవాళ్ళు ఈ రోజుల్లో పెళ్ళిళ్లు గుళ్ళోనే చేయిస్తున్నారు.

తరువాత ఇరవైరోజులు అత్తవారింట్లో హాయిగా, తెలియకుండానే గడచిపోయాయి. సమయానికి టిఫిన్లు, షడ్రసోపేతంగా భోజనాలు విహారాలు ఆఫీసుకు వెళ్ళాలనే బాధలేదు.

సీమటపాకాయవంటి మా చిట్టిమరదలు చేసే చిలిపిచేష్టలకు రోజల్లా నవ్వుకోడం రాత్రులు పడగ్గదిలో నేను సరోజా, బృందావనంలోనిరాధామాధవుల్లా అనిర్వచనీయమైన ఆనందాబ్ధిలో మునిగిపోవడం అందుకే కాబోలు అత్తిల్లు స్వర్గమంటారు మనవాళ్ళు.

మరలా వచ్చి తీసుకెళ్ళడానికి శెలవు దొరకదని, సరోజను నాతో తీసుకొని 'ఖర్గపూర్' వెళ్ళిపోయాను.

కొత్తకాపురం గలగలాపారే సెలయేటిలా సాగిపోతోంది.

పెళ్ళికివచ్చిన డబ్బు రెండు సంవత్సరాల్లో హరించిపోయింది. మా పాత మోజులకు బూజులు పట్టాయి. జీవితం ఆవకాయపచ్చడి కాదుగా — పాతబడ్డా రుచిపెరగడానికి.

"ఏమండీ పక్కింటావిడ పెర్లిన్

చీర కొనుక్కుంది చూశారా? తెల్లగా పాలనురగలా ముద్దు వస్తూందండీ, వాక్కూడా ఒకటి తీసుకోండి" అంది గోముగా సరోజ.

"ఎంతని" అడిగాను.

"అరవై రూపాయలు" అంది.

"అరవై రూపాయలుపెట్టి చీరకొంటే ఇక నెలంతా మనం గడ్డితిని గాలార గించాలి" అన్నాను కోపంగా.

కళ్ళల్లో నీళ్ళు నింపుకొని, పైట కొంగుతో ఒత్తుకుంటూ వెళ్ళిపోయింది సరోజ.

ఛీ ఛీ.... ఈ ఆడవాళ్ళతో యిదే బాధ అర్థం చేసుకోరు. ప్రతిదానికి అటుక గుమస్తాగాడ్ని నన్ను పెర్లిన్ చీరలు వెల్వెట్ జేబులు తెమ్మంటే ఎక్కడ్నించి తీసుకురాను. నా భార్యకు మంచి చీరలు కొనాలని నాకు మాత్రం ఉండదూ.

అయినా ఏంచేయగలను. నా ఉద్యోగం గానుగెద్దులాంటిది. నా జీవితం గ్రాశెకోకవంటిది. పోనీ, ఏ లాటరీలోనైనా ఒక లక్షరూపాయలు వస్తాయేమోనని ఎన్నికలలు కన్నాను.... ఎన్ని టిక్కెట్లు కొన్నాను. ఏం లాభం నాక్కాదుగదా కనీసం నేను ఎరుగున్న వాళ్ళకైనా రాలేదు.

ఇంతలో రణగొణధ్వనిచేసుకొంటూ పక్కింట్లో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్ రోయల్- ఎన్ఫీల్డు మోటారు సైకిలు


మా ఫ్యాక్టరీలో—

నవారు-స్పిండిల్, వెబ్బింగ్ సిల్కు- మొదలగు టేపులు మంచములకు, చెయిర్స్ వగైరాలకు అన్ని రంగులలోనూ, నాణ్యమయిన నూలుతో-ఆరితేరిన నిపుణతగల్గిన పనివారలుచే మరమగ్గములతో 1" to 2" నవారు టేపులు, తయారుఅగుచున్నవి! 10 సం॥రం పైగా అన్ని షాపులలో అమ్మకమునకు సిద్ధపర్చుచున్నాము. కాబట్టి మా కంపెనీ **V. S. T.** మార్కును గమనించ గోర్తాము.

ఇట్లు

వసుంధరా స్పిండిల్ టేప్ వర్క్సు,

***Prop. K. M.*** ప్రభాకరం & కో,

పాలకొల్లు

వచ్చింది. పీ దొకడు నాకే పెళ్ళాముం దంటా సెకిలెక్కించుకొని రోజూరెండు సార్లు ఊరంతా ఊరేగుతాడు.

మా యింటి వెనుక మేడలో ఉన్న కాంట్రాక్టరు రెండుచేతులా సంపాదిస్తు న్నాడు. అతని కొడుకు కిషన్‌లాల్ వృత్తి జులాయివెధవ దిలీప్‌కుమార్‌లా జుట్టు రేపుకొని, ప్రదీప్‌కుమార్‌లా మూతిపొడుగు నా మీసం పెంచి, స్టంట్ హీరోలా కారునడుపుతూ ఫోజులు కొడుంటాడు అదే తన డ్యూటీ అన్న ట్లుగా....

* * *

ఒకనాటి అన్నులమిన్న, అపరింజి బొమ్మ, నా అర్ధాంగి అయిన సరోజ సిగ్గు, లజ్జ విడిచి, కట్టుకున్న మొగుణ్ణి నన్ను కాదని, అర్ధరాత్రి ఎవరికి తెలియ కుండా లేచిపోయింది.

ఈతరాని వాడు ఏట్లో దిగినట్టు, నాలాటి అసమర్ధుడు పెళ్ళిచేసుకుంటే ఏమౌతుంది మరి....

సరోజకిషన్‌లాల్‌తోకలసికలకత్తాలో తిరుగుతుండగా చూశానని ఎరిగినవాడు ఒకడు చెప్పాడు.

> **విడాకులు**
>
> కలిగివుంటే కలదు సుఖం -
> విడిపోతే మరింత సుఖం
> అనే సత్యాన్ని బలపరిచే
> భర్త.

నాకు తల తీసేసినట్లయింది, ఎక్కడి కెళ్ళినా యిదేగొడవ. ఆఫీసులోను బయటకూడా నన్ను చూడగానే ఒకటే గుసగుసలు నా భార్య లేచిపోతే వాళ్ళ కెందుకు దుగ్ధ.

సంసారమంటే ఒడ్డులేని సాగరమని దారి తెలియని కాంతారమని తెలుసు కున్నాను.

మిలటరీలోచేరి దేశసేవ చేద్దామని ఎంతో ఉబలాటపడ్డాను. కానీ, నా పెర్స నాలిటీచూసి పనికిరావు పొమ్మన్నారు.

సన్యాసుల్లో కలవడానికి అభ్యంతరం లేదుకనుక సన్యాసం తీసుకోడానికి నిశ్చ యించుకొని ...

"హరే రాం....దీనదయాళ్" అంటూ లేచాను.

టేబుల్ లైటు వెలుగులో సగంలో ఆపిన నవలచూసి కళ్ళు నులుముకుంటూ ప్రక్కకుచూశాను. సరోజ మత్తుగా నిదురపోతోంది.

కలగని కలవరపడిన - నామనసు స్థిమితపడింది.

టేబుల్‌లైట్ ఆఫ్‌చేసి- బెడ్‌రూం లైటు వెలిగించాను.

భగవంతుడా! నాకు కార్లు.... మేడలూ అక్కరలేదు. సంసారం యిలా గుట్టుగా రభసలేకుండా సాగిపోనీ.

ఈ జన్మకు ఇంతేచాలు అనుకున్నాను! మంచంమీద నడుం వాలుస్తూ!

★

జయశ్రీ